గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.రాజా ఇలాంగో క్రిమినల్ అప్పీలు నెంబరు.813/2015

**తీర్పు:**

కుటుంబ న్యాయస్థానము, ఎల్.బి.నగర్, రంగారెడ్డి జిల్లా జారీచేయబడిన ఎం.సి.నెంబరు.190/2011లోని క్రిమినల్ ఎం .పి.నెంబరు.35/2015లో తేది.14-07-2015 న జారీ చేసిన ఉత్తర్వును సవాలు చేస్తూ, అప్పీలుదారు ద్వారా ఈ క్రిమినల్ అప్పీలు దాఖలు చేయబడినది.

అప్పీలుదారుని నుండి, మనోవర్తి కోరుతూ, మొదటి-ప్రతివాది ఎం.సి.నెంబరు.190/2011 ను దాఖలు చేసెను.ప్రధాన కేసును పరిష్కరించుటకు ముందు, మొదటి ప్రతివాది, తాను ఉద్యోగము చేయుచున్న విషయమును దాచి పెట్టి ఉద్దేశ్య పూర్వకంగా తప్పుదు సాక్ష్యమిచ్చినదను కారణము మీద, దర్యాప్తు నిర్వహించుటను కోరుతూ, . సెక్షన్ 340 సిఆర్.పి.సి క్రింద క్రిమినల్ ఎం.పి.ని, పిటిషనర్ దాఖలు చేసియుండెను.కానీ, ఆ దరఖాస్తు హాజరు కాని కారణముల వలన కొట్టివేయబడినది.దీని వలనే భాదితుడైన దరఖాస్తు దారుడు అప్పీలు దాఖలు చేసెను.

కేసును వినినాము మరియు రికార్డులో ఉన్న సాక్ష్యములను పరిశీలించబడును.

కేసులోని యోగ్యతలను పరిశీలించుటకు ముందు, సవాలు చేయబడిన ఉత్తర్వు గైర్హాజరీలో కొట్టివేయబడినదని,గుర్తించవల్సిన అవసరమున్నది. హైకోర్టు కాకుండా, ఏ ఇతర కోర్టు అయిన సెక్షన్ 340(1) లేక (2) క్రింద, ఫిర్యాదు చేయుటకు తిరస్కరించిన సందర్భంలో భాదితుడైన కక్షిదారుడు, ముందు కోర్టుకు బద్దుడైన కోర్టులో అప్పీలు చేసుకొనవలెనని, సి.ఆర్.పి.సి. సెక్షన్-

341 ఉద్దేశించును, సబ్ సెక్షన్(1)లోని క్లాజు (బి) యొక్క ప్రయోజనంలో సి.ఆర్.పి.సి. సెక్షన్ 195(4) యొక్క భావములో అటువంటి క్రిందటి కోర్టు యొక్క శిక్షవిధింపులు లేక అప్పీలు చేయదగిన డిక్రీల నుండి, సాధారణంగా అప్పీళ్లు నిర్వహింపబడునని, సి.ఆర్.పి.సి. సెక్షన్ 195(4) ఉద్దేశించుచున్నది.

ప్రస్తుత కేసులో, సవాలు చేయబడిన ఉత్తర్వు క్రిందటి కోర్టు అప్పీలు చేయదగిన డిక్రీ గాని, లేక శిక్ష విధింపు నుండి గాని వచ్చియుండలేదు.విషయంలోని దృష్టికోణము రీత్యా, ఈ అప్పీలు నిర్వహింపబడదు మరియు అందువలన అప్పీలు కొట్టివేయబడుటకు అర్హమైనది.

ఆ ప్రకారంగా, క్రిమినల్ అప్పీలు, నిర్వహింపదగినది కాదని కొట్టి వేయబడినది.

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ *న్యాయమూర్తి రాజా ఎలాంగో*

**తేదీ: 7.9.2015**

**ఎన్. ఎన్**